
అధికారులతో మాట్లాడుతున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి: జడ్సీ

గచ్చిబౌలి, సెప్టెంబర్ 25(ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారత కోసం రాష్ట్రం ప్రభుత్వం కృషి చేస్తోందని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. కార్యాలయంలోని తన చాంబర్‌లో జోన్ పరిధిలోని చందానగర్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, యూసఫ్‌గూడ సర్కిళ్ల ప్రాజెక్టు అధికారులతో ఇందిరా మహిళా శక్తి పథకంపై సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీ పరిధిలో దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిని పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం యొక్క ఉద్దేశాన్ని ఆయా సర్కిళ్లలో విస్తృతంగా ప్రచారం చేసి మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి స్వశక్తితో ఎదిగేందుకు జీహెచ్‌ఎంసీ సహకారం అందిస్తుందని వివరించారు. జోనల్ అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్‌రెడ్డి, ఉపకమిషనర్లు సుల్తాన, ముకుందారెడ్డి, ఫైనాన్షియల్ అడ్వైజర్ సుధాకర్, మెడికల్ ఆఫీసర్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.


క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న సంజయ్‌కుమార్, కమాండెంట్ సన్ని

కొండాపూర్ బెటాలియన్‌లో క్యాంటీన్ ప్రారంభం

గచ్చిబౌలి, సెప్టెంబర్ 25(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ బెటాలియన్‌లో సబ్సిడీ క్యాంటీన్‌ను రాష్ట్ర ప్రత్యేక పోలీస్ అడిషనల్ డైరెక్టర్ సంజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. నాణ్యత కలిగిన ఆహారాన్ని సిబ్బందికి అందించాలని ఆయన నిర్వాహకులను కోరారు. ఈ క్యాంటీన్‌ను బెటాలియన్ సిబ్బంది. ఉద్యోగులు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ సన్ని, ఎంఎస్ సిద్దిఖీ, వీరయ్య, రెహమాన్, బాలకృష్ణ. రాంబాబు, బెటాలియన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ సురేష్‌కుమార్

ఉచిత వైద్య శిబిరం

జీడిమెట్ల, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): అంగవైకల్యం తీవ్ర మనోవేదనకు గురి చేస్తుందని, అంగ వైకల్యం గల వారిని ఆదుకోవడానికి ఆకార్ ఆశా హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయమని బాలానగర్ డీసీపీ కె.సురేష్‌కుమార్ కొనియాడారు. బుధవారం బాలానగర్‌జోన్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్, ఆకార్ ఆశా హాస్పిటల్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట ప్రాంతం, ఆజ్‌బెస్టాస్ కమాన్ సమీపంలోని రెడ్డి సంక్షేమ భవన్ ఫంక్షన్‌హాల్‌లో ఉచితవైద్య శిబిరం, శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈ శిబిరంలో శారీరక, పుట్టుకతో, అగ్ని ప్రమాదాలు, యాక్సిడెంట్ వలన కలిగిన వైకల్యమునకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా శిబిరం నిర్వహించిన డాక్టర్ భరతెందు సైన్‌ను డీసీపీ కొనియాడారు. అంగ వైకల్యం గలవారు ఆకార్ ఆశా ఆసుపత్రి యాజమాన్యాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ హన్మంతరావు, జగద్గిరిగుట్ట సీఐ కె.క్రాంతికుమార్ పాల్గొన్నారు.


క్రీడల్లో ప్రతిభ కనబరిచి షీల్డ్ దక్కించుకున్న క్రీడాకారులు

ముగిసిన ఖో ఖో పోటీలు

నిజాంపేట్, సెప్టెంబర్ 25(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లిలోని వల్లూరిపల్లి రత్తయ్య, సీతమ్మ విజ్ఞాన జ్యోతి పాఠశాలలో ఈనెల 22 నుంచి 25 వరకు జరిగిన ఖో ఖో పోటీలు బుధవారంతో ముగిశాయి. ఈ ముగింపు వేడుకల్లో పాఠశాల తరుపున వల్లూరిపల్లి రమణ, పాఠశాల డైరెక్టర్ కొడాలి విజయరాణి, వీఎన్‌ఆర్ కళాశాల పీఈటీ ప్రతినిధులు శ్రీరామ్, ఖో ఖో అసోసియేషన్ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థులు అద్భుత ప్రదర్శన ఇచ్చారన్నారు. ఈ క్రీడల్లో అండర్-14 ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి వచ్చిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులను గెలుచుకున్నట్లు తెలిపారు.

కొంపల్లి పురపాలక సంఘంలో కుక్కలకు టీకాలు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబర్ 25(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ రెబీస్ డే సందర్భంగా కొంపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో బ్లూక్రాస్ సొసైటీ సంస్థ వారు పురపాలక సంఘంలో పలు బస్తీలు, కాలనీల్లో పెంపుడు, వీధి కుక్కలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, కమిషనర్ శ్రీహరిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం శ్రీశైలంయాదవ్ మాట్లాడుతూ.. పెంపుడు కుక్కలకు యజమానులు టీకాలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో శిరీష, రవి, జానీ, బ్లూక్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హి సేవపై వ్యాసరచన పోటీలు


విద్యార్థినికి ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న కమిషనర్ సత్యనారాయణ

దుండిగల్, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): దుండిగల్‌లో ఎంఎల్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల, జిల్లా పరిషత్ హైస్కూల్‌ల్లో స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు దుండిగల్ కమిషనర్ కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. తెలంగాణలో ప్లాస్టిక్ బ్యాన్, వాటి వలన పర్యావరణానికి జరుగుతున్న నష్టం, ప్రతీ ఇంటిలో తడి, పొడి చెత్తను వేరు చేసి తడిచెత్తను కంపోస్టుగా తయారు చేయడం, ఎనిరాన్మెంటుకు హాని కలుగకుండా చూసుకోవాల్సిన జాగ్రత్తలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచందర్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'మలేషియన్ టౌన్‌షిప్‌లో పార్కులను రక్షించాలి'

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీలోని మలేషియన్‌టౌన్‌షిప్ (రెయిన్ ట్రీ పార్కు)లో పార్కుల్లో నిర్మించిన కమర్షియల్ భవనాలను తొలగించాలని హైడ్రాకు ప్రజా ఆలోచన వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల గోపాలరావు బుధవారం ఫిర్యాదు చేశారు. మలేషియన్ టౌన్‌షిప్‌లో రెండు పార్కులు కబ్జాలు చేసి అందులో కమర్షియల్ భవనాలు నిర్మించి అద్దెల రూపంలో లక్షలు వసూలు చేస్తున్నారన్నారు. హుడా అనుమతి మేరకు పార్కులు వదిలేయకుండా నిర్మాణాలు చేశారని, తక్షణమే మాకు పార్కులు వినియోగంలోకి తీసుకొచ్చేందుకు హైడ్రా మలేషియన్‌టౌన్‌షిప్‌కు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. 2014 నుంచి జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి మూసాపేట్, కూకట్‌పల్లి సర్కిళ్ల అధికారులతో పాటు జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయానికి రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. హైడ్రాతో పార్కు స్థలాలను రక్షించి జీహెచ్‌ఎంసీకి అప్పగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

షాపూర్‌నగర్‌లో కూన వెంకటేష్‌గౌడ్ జయంతి

షాపూర్‌నగర్, సెప్టెంబర్ 25(ఆంధ్రజ్యోతి): దివంగత నాయకుడు కూన వెంకటేష్‌గౌడ్‌ను స్మరించుకుంటూ బుధవారం షాపూర్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ నేత కూన శ్రీనివాస్‌గౌడ్ హాజరై వెంకటేష్‌గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, సనత్‌నగర్ నియోజవర్గాల్లో వెంకటేష్‌గౌడ్ సుపరిచిత నాయకుడిగా ప్రజలకు సేవలందించారన్నారు.

సర్కారు అంగీకారం.. జేఎన్‌టీయూ తిరస్కారం..!

- అటానమస్ ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతుల్లో గందరగోళం
- సెమిస్టర్ ఫలితాలు అందక విద్యార్థుల అయోమయం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): 'పిల్లికి చెలగాటం.. ఎలుకకు ప్రాణ సంకటం' అన్నచందంగా తయారైంది జేఎన్‌టీయూ పరిధిలోని అటానమస్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి. యూనివర్సిటీ పరిధిలో దాదాపు 80 అటానమస్ హోదా కలిగిన ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా, సగానికి పైగా కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు సెమిస్టర్ ఫలితాలను యూనివర్సిటీ ఉన్నతాధికారులు నిలిపివేశారు. తరుచుగా సెమిస్టర్ ఫలితాల వెల్లడిలో జేఎన్‌టీయూ అధికారులు చేస్తున్న జాప్యంపై.. ఆయా కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి తీవ్రంగా నిరసన వ్యక్తమవుతోంది. సెమిస్టర్ ఫలితాల ఆలస్యంపై అటానమస్ కాలేజీల యాజమాన్యాలను విద్యార్థులు సంప్రదిస్తే జేఎన్‌టీయూ అధికారులు ఆమోదించడం లేదని చేతులెత్తేస్తున్నారు. ఇదే విషయంపై యూనివర్సిటీ ఉన్నతాధికారులను కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు సంప్రదిస్తే.. ఆయా కాలేజీల్లో నిర్వహిస్తున్న కోర్సులకు జేఎన్‌టీయూ నుంచి అనుమతులు లేనందునే ఫలితాలను నిలిపివేసినట్లు చెబుతున్నారు.


జేఎన్‌టీయూ పరిపాలనా భవనం

మూడేళ్ల క్రితం సర్కారు అనుమతించినా..

ప్రభుత్వం నిర్వహించిన కౌన్సెలింగ్ ద్వారా మూడేళ్ల క్రితం ఆయా కోర్సుల్లో తమ పిల్లలను చేర్పితే, జేఎన్‌టీయూ అధికారులు నింపాదిగా కొన్ని కాలేజీల్లో కోర్సులకు అనుమతుల్లేవని ఇప్పుడు చెబుతుండడం పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటానమస్ కాలేజీల్లో సర్కారు అనుమతించిన కోర్సులకు, జేఎన్‌టీయూ అధికారులు అనుమతుల్లేవనడం విడ్డూరంగా ఉందని వాపోతున్నారు. ముఖ్యంగా మేడ్చల్, దుండిగల్, దూలపల్లి, ఘట్‌కేసర్, మైసమ్మగూడ, శంషాబాద్, మొయినాబాద్, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లోని కొన్ని కాలేజీల్లో ఇటువంటి సమస్య ఉన్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అటానమస్ కాలేజీల యాజమాన్యాలకు, జేఎన్‌టీయూ అధికారులకు మధ్య పొసగకుంటే, విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన ఫలితాలను ఆపేయడమేంటని ప్రశ్నిస్తున్నారు. ఒకట్రెండు కోర్సులకు అనుమతులు లేకుంటే వాటివరకు ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టాలే గానీ, అనుమతులున్న కోర్సుల ఫలితాలను నిలిపేయడం జేఎన్‌టీయూ అధికారులకు సమంజసంగా లేదంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అటానమస్ కాలేజీల్లో సెమిస్టర్ ఫలితాలను తక్షణం ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. నాలుగు నెలలుగా యూనివర్సిటీకి రెగ్యులర్ వైస్‌చాన్స్‌లర్ లేకపోవడం, ఇన్‌చార్జ్ వైస్ చాన్స్‌లర్ యూనివ ర్సిటీకి నెలకు ఒక్కసారైనా రాకపోతుండడంతో వర్సిటీలో పాలన గందరగోళంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీధర్‌రెడ్డి

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దంత వైద్యశిబిరం

చందానగర్, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్ ఆధ్వర్యంలో గంగారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ దంత వైద్యుడు శ్రీధర్‌రెడ్డి చిన్నారులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులతో పాటు టూత్‌పేస్టులు, బ్రష్‌లు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ హోప్ వ్యవస్థాపక అధ్యక్షుడు విజయ్ కుమార్, అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సెక్రటరీ సింగరెడ్డి శాంతిభూషన్‌రెడ్డి, సెక్రటరీ ప్రవీణ్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, వెంకట్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

లేబర్ అడ్డా నోవాటెల్ రోడ్డుకు తరలింపు

మియాపూర్: హఫీజ్‌పేటలోని లేబర్ అడ్డాను ఆర్టీవో కొండాపూర్ నోవాటెల్ రోడ్డుకు ట్రాఫిక్ పోలీసులు మార్చారు. హఫీజ్‌పేటలో లేబర్ అడ్డా ఉండటంతో కార్మికులు వేచివుండటం, వాహనాల్లో పనులకు వెళ్లే సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో నోవాటెల్‌కు మార్చారు.

ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ కార్యక్రమానికి ఆరాధన టీవీ ప్రతిభా పురస్కారం


నాగరాజుకు పురస్కారం అందజేస్తున్న జస్టిస్ శేషశయనారెడ్డి

చిక్కడపల్లి, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ న్యూస్‌చానల్ ఏబీఎన్-ఆంధ్రజ్యోతిలో ప్రసారమయ్యే ప్రత్యేక కార్యక్రమానికి ఆరాధన 30వ టీవీ ప్రతిభా పురస్కారం లభించింది. బుధవారం రాత్రి త్యాగరాయగానసభలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ శేషశయనారెడ్డి ఏబీఎన్-ఆంధ్రజ్యోతిలో ప్రసారమవుతున్న వ్యవసాయం ఎట్ ఆర్గానిక్ కార్యక్రమ రచయిత, నిర్మాత నాగరాజును సన్మానించి పురస్కారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీవీలలో ప్రసారమవుతున్న కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రేలంగి నరసింహారావు, లంక లక్ష్మీనారాయణ, చిల్లా రాజశేఖరరెడ్డి, హనుమంతరావు, నిర్వాహకులు లోకం కృష్ణయ్య, నిర్మలా ప్రభాకర్, రేణుకా ప్రభాకర్, ఉమర్‌ఖాన్ పాల్గొన్నారు.

మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీ

షాపూర్‌నగర్, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): వైద్యంలో అధునాతన చికిత్స సామర్థ్యాల్లో ముఖ్యమైన దశను చూచించే రోబోటిక్ సర్జరీనీ మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రిలో బుధవారం ప్రారంభించడం హర్షణీయమని ప్రముఖ సినీనటి జయసుధ కపూర్ అన్నారు. బుధవారం సూరారంలోని మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీనీ ఆమె ప్రారంభించి మాట్లాడారు. రోబోటిక్ టెక్నాలజీని ప్రవేశపెట్టడం ఆధునాతన, కచ్చితమైన తక్కువ హానికర చికిత్స ఎంపిక కోసం ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సర్జరీ ద్వారా రోగి త్వరగా కోలుకోవడం, సంక్లిష్టతను తగ్గించడం, రోగులకు మరింత ప్రభావంతమైన, సౌకర్యవంతమైన చికిత్సను అందజేయవచ్చని అన్నారు. అంతర్జాతీయ భద్రత, మార్గదర్శకాలను పాటిస్తూ ఈ టెక్నాలజీతో చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రముఖ సినీనటి జయసుధ

ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ సీహెచ్ భద్రారెడ్డి మాట్లాడుతూ టెక్నాలజీ ద్వారా ఆరోగ్య సమస్యను అభివృద్ధి చేయడంపై తమ అన్వేషణ కొనసాగుతూనే ఉంటుందన్నారు. రోబోటిక్ సర్జరీ శస్త్ర చికిత్సల కచ్చితత్వాన్ని మెరుగు పర్చడమే కాకుండా, రోగులకు తాము అందించే సంరక్షణ పెరుగుతుందన్నారు. రోబోటిక్ టెక్నాలజీ ద్వారా కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోక్రైనాలజీ, క్యాన్సర్ రీసెర్చ్, కిటికల్ కేర్, ట్రామా, ఎమర్జెన్సీ మెడిసన్, ఇంటర్నల్ మెడిసన్, జర్నల్ సర్జరీ, మదర్ అండ్ చైల్డ్ కేర్, ఆర్థోపెడిక్, ఆప్తాల్మాలజీ, ఈఎన్‌టీ, ఫల్మానాలజీ, డెర్మటాలజీ, సైకీచార్టీ వంటి విస్తృత శ్రేణి వైద్యం కోసం సమగ్ర సంరక్షణను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ సీహెచ్ ప్రీతిరెడ్డి, టెక్నాలజీ నిపుణులు డాక్టర్ అంజనీ కుమార్, వైద్య బృందం పాల్గొన్నారు.

'ల్యాబ్ 2 ల్యాండ్ స్వతంత్ర్య సంస్థ'

రాయదుర్గం, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక మోసం ఆరోపణలు ఎదుర్కొంటున్న ల్యాబ్ 2 ల్యాండ్ అగ్రిటెక్ సొల్యూషన్స్ స్వతంత్ర్య సంస్థగా పని చేస్తుందని టీహబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాస్‌రావు స్పష్టం చేశారు. ల్యాబ్ 2 ల్యాండ్ సంస్థ టీ-హబ్ వద్ద కార్యాలయం స్థలాన్ని అద్దెకు మాత్రమే తీసుకుందని, టీహబ్ యాక్సిలరేటర్, గ్రో త్ ప్రోగ్రామ్‌లలో దేనికి మద్దతు లేదని, నిధుల పరంగా వేరే ఏవిధమైన కార్యకలాపాలు, నిర్ణయాలలో టీహబ్ ప్రమేయం లేదని పేర్కొన్నారు. తాము కచ్చితమైన రిపోర్టింగ్‌లను మాత్ర మే ప్రోత్సహిస్తామని, స్థలాన్ని లీజుకు ఇచ్చే స్టార్టప్ ఎలు, టీహబ్ నిర్మాణాత్మకమైన కార్యక్రమాల ద్వారా మద్దతు ఇచ్చే సాటర్టప్‌ల మధ్య తేడాను గుర్తించడం

శృంగేరీ శారద శంకరమఠంలో శరన్నవరాత్రులు

అల్లాపూర్, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): మోతీనగర్‌లోని శృంగేరీ శారద శంకరమఠంలో అక్టోబర్ 2 నుంచి పది రోజుల పాటు శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు మఠం ప్రతినిధి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవరాత్రుల ఆద్యంతం నిత్యం ఉదయం 8 గంటలకు మొదలయ్యే విశేషపూజలు, అభిషేకాలతో పాటు హోమాలు, పారాయణాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనుందని నిర్వాహకులు తెలిపారు.

జీడిమెట్ల సద్గురు ఇంజనీరింగ్ కంపెనీలో.

యంత్రం మీదపడి కార్మికుడి మృతి

జీడిమెట్ల, సెప్టెంబర్ 25(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలోని వినాయకనగర్‌లో ఓ పరిశ్రమలో పనికి వెళ్లిన కార్మికుడిపై యంత్రం పడటంతో తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. జీడిమెట్ల పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కృష్ణా జిల్లా మచిలీపట్నం చెందిన శ్రీనివాసరావు(35) బోరబండలో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. జీడిమెట్ల వినాయకనగర్ సమీపంలోని సద్గురు ఇంజనీరింగ్ కంపెనీలో ప నిచేయడానికి బుధవారం సాయంత్రం వెళ్లాడు. డీసీఎంలో వచ్చిన మిషన్ దింపుతుండగా అదుపుతప్పి మిషన్ కార్మికుడిపైన పడటంతో మృతి చెందాడు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ఇంగ్లిష్‌లో 'బ్రెయిలీ' పాఠ్యపుస్తకాలు

ఓల్డ్‌మలక్‌పేట, సెప్టెంబర్ 25(ఆంధ్రజ్యోతి): అంధ విద్యార్థుల పాఠ్యపుస్తకాల ముద్రణ ఇప్పటి వరకు తెలుగుభాషలోనే జరగగా, ఇప్పుడు ఆంగ్ల మాధ్యమంలో చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అంధ విద్యార్థులకు కూడా ఆంగ్లమాధ్యమం ప్రవేశపెట్టాలనే ఉద్దేశంతో మొట్టమొదటి సారిగా ఇంగ్లిష్‌లో బ్రెయిలీ లిపి పాఠ్యపుస్తకాల ముద్రణ చేపట్టారు. ఓల్డ్‌మలక్‌పేటలోని వికలాంగుల కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్న బ్రెయిలీ ప్రింటింగ్ ప్రెస్‌లో పాఠ్యపుస్తకాల ముద్రణ కొనసాగింది. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ముద్రించిన పాఠ్యపుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. త్వరలో వీటిని విద్యార్థులకు అందించనున్నారు. తెలంగాణలో మహబూబ్‌నగర్, కరీంనగర్, హైదరాబాద్‌లో మూడుచోట్ల, ఆదిలాబాద్, వరంగల్, నల్లగొండ జిల్లాల్లో అంధ పాఠశాలలు కొనసాగుతున్నాయి.


సిద్ధంగా ఉన్న ఇంగ్లిష్ పాఠ్యపుస్తకాలు

ఇనార్బిట్ మాల్‌లో 'కొత్త గేమింగ్ జోన్'

హైదరాబాద్ సిటీ: మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్‌లో గేమ్ పలాసియో అందుబాటులోకి వచ్చింది. మాల్‌లోని లెవెల్-4లో ఏర్పాటు చేసిన ఈ గేమింగ్ జోన్ ఇంటిల్లిపా ది కోరుకునే వినోదం అందించటంతో పాటు, హైదరాబాద్‌లో గతంలో ఎన్నడూ చూడని గేమ్స్ కూడా తీసుకువచ్చినట్లు స్నో వరల్డ్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకుడు ప్రసూక్ జైన్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డైనింగ్, బోటిక్ బౌలింగ్, అత్యాధునిక గేమింగ్ ఆర్కేడ్ సమ్మేళనంగా ప్రతి ఒక్కరికీ అవసరమైన వినోదం అందిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా ఇది 7వ పలాసియో అన్నారు. 4 లేన్ బౌలింగ్ అల్లే, ఆర్కేడ్ గేమ్‌లు, వీఆర్ అనుభవాలు, ట్రామ్‌పోలిన్ వినోదం, అసాల్ట్ లెజెండ్స్ ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్ వంటి గేమ్‌లు ఇక్కడ అందుబాటులో ఉంటాయన్నారు. ఇనార్బిట్ మాల్స్ లీజింగ్, మార్కెటింగ్ కార్పొరేట్ కమ్యూనికేషన్, ఎస్‌వీపీ రోహిత్ గోపాలని మాట్లాడుతూ.. నగరవాసులకు కొత్త అనుభవాలను అందించాలనే తమ ప్రయత్నాన్ని ఇది వెల్లడిస్తుందన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్‌కు శుభాకాంక్షలు



మియాపూర్: శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కూన సత్యంగౌడ్ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష, నాయకులు నవీన్‌కుమార్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గాయత్రి, మధు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.


సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

హైదర్‌నగర్, సెప్టెంబర్ 25(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి ఆపదలో ఉండి వైద్యచికిత్సలు చేయించుకోలేని వారికి వరంగా మారిందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ ఆదిత్యనగర్‌కు చెందిన మహమ్మద్ హుస్సేన్, వివేకానందనగర్ సుమిత్రనగర్‌కు చందిన లక్ష్మి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో మహమ్మద్ హుస్సేన్‌కు రూ.1.50 లక్షలు, లక్ష్మి రూ.1.25 లక్షలు మంజూరైన పత్రాలను ఎమ్మెల్యే బాధిత కుటుంబసభ్యులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌యాదవ్, శోభన్, మహేష్, మల్లయ్య, ప్రమీల పాల్గొన్నారు.


మాట్లాడుతున్న యుపీఎన్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న

అశ్లీల, విష సంస్కృతిపై పోరాడుదాం

మియాపూర్, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): నేటి సమాజాన్ని పట్టిపీడిస్తున్న ఆశ్లీల, విష సంస్కృతిపై అందరూ పోరాడాలని యూపీఎన్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న అన్నారు. బుధవారం మియాపూర్ స్టాలిన్‌నగర్‌లో జరిగిన ఐక్య ప్రజానాట్య మండలి (యుపిఎన్ఎం) విస్తృత సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సాంకేతిక అభివృద్ధి జరుగుతుందని సంబరపడుతున్న ప్రస్తుత సమయంలో యువవత భవితను నిర్వీర్యపరిచే విధంగా సోషల్ మీడియా వేదిక మారిందని, ముఖ్యంగా వివిధ వెబ్‌సైట్లలో అశ్లీల దృశ్యాలు, సినిమాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విష సంస్కృతి మారాలని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. కార్యక్రమంలో యూపీఎన్‌ఎం రాష్ట్ర అధ్యక్షుడు మైదంశెట్టి రమేష్, వనం సుధాకర్, అనిల్‌కుమార్, రాంబాబు, రాజు, లావణ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మానవతావాది దీన్‌దయాళ్ ఉపాధ్యాయ

వాడవాడలా పండిత్ జయంతి

గచ్చిబౌలి, సెప్టెంబర్ 25(ఆంధ్రజ్యోతి): మానవతావాది, సంఘసంస్కర్త పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతిని లింగంపల్లి బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవి కుమార్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై పండిత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లింగంపల్లి, తారానగర్ ప్రాంతాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్లేశ్, బుచ్చిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, రాంరెడ్డి, కృష్ణంరాజు, వెంకట్, బాలకృష్ణ, నాగిరెడ్డి పాల్గొన్నారు.

మహనీయుడు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ

నిజాంపేట్: అంత్యోదయ విధానంతో సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తులను ప్రభుత్వ పథకాల్లో ప్రయోజనం చేకూరాలని మానవాళికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు దీన్‌దయాళ్ ఉపాధ్యాయుడని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి అన్నారు. ప్రగతినగర్ బీజేపీ ఆధ్వర్యంలో దీన్‌దయాళ్ జయంతిని జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వరాచారి, అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నరేంద్రచౌదరి, డాక్టర్ ఎంఆర్‌ఎస్ రాజు, నిజాంపేట్, బాచుపల్లి అధ్యక్షులు భిక్షపతియాదవ్, ప్రసాద్‌రాజు పాల్గొన్నారు.


ఆల్విన్‌కాలనీలో దీనదయాళ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

దుండిగల్: పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలోని సింహపురికాలనీ ఏ-బ్లాక్ పార్కులో బీజేపీ ఇన్‌చార్జి జిల్లా అధ్యక్షుడు, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి నాయకులతో కలిసి మొక్కలు నాటారు. పీసరి కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్, సీతారామిరెడ్డి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

ఆల్విన్ కాలనీలో..

మియాపూర్: పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు బుధవారం హఫీజ్‌పేట డివిజన్ ఆల్విన్‌కాలనీలో బీజేపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా గీతాసెల్ కన్వీనర్ రవిగౌడ్, బీజేపీ మజ్దూర్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆళ్లవరప్రసాద్ పాల్గొన్నారు.


పార్కులో మొక్కలు నాటుతున్న ఎస్ మల్లారెడ్డి


ప్రగతినగర్‌లో పాల్గొన్న నాయకులు


దిన్‌దయాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రవికుమార్‌యాదవ్ తదితరులు


విద్యార్థులకు రీసైక్లింగ్‌పై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

కాగితపు వ్యర్థాల రీసైక్లింగ్ వర్క్‌షాపు

రాయదుర్గం, సెప్టెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని గౌలిదొడ్డి కేశవ్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో మంథన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు బుధవారం విరాళాల డ్రైవ్, వర్క్‌షాపును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాగితపు వ్యర్థాలను సేకరించి వాటిని ముక్కలుగా చేసి గుజ్జుగా మార్చి, ఆగుజ్జుతో బొమ్మలు, శిల్పాలు, అలంకార వస్తువులు తయారు చేసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ వర్క్‌షాపులో పేపర్ రీసైక్లింగ్ కళను పిల్లలకు నేర్పించారు. ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్‌సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావాన్ని అభినందించారు. సృజనాత్మకత, పర్యావరణంపై బాధ్యతను ప్రోత్సహించే అర్థవంతమైన ప్రాజెక్టులను తమ విద్యార్థులు చేపట్టడం అభినందనీయమన్నారు.